క్లుప్తంగా

విద్యార్థుల వివరాలు నమోదు చేయండి

ములకలచెరువు : యూడైస్ ప్రొఫైల్‌లో విద్యార్థుల వివరాలను నమోదు చేయాలని ఎంఈఓ వెంకటరమణ పాఠశాల హెచ్‌ఎంలకు ఆదేశించారు. మంగళవారం స్థానిక ఎమ్మార్సీలో ప్రభుత్వ, ప్రైయివేటు పాఠశాలల హెచ్‌ఎంలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యూడైస్ పోర్టల్‌పైన అవగాహన కల్పించారు. నిర్ణీత సమయంలో పూర్తి చేయించాలని సూచించారు. సమావేశంలో ఎంఈఓ-2 శంకరయ్య, రిసోర్స్ పర్సన్స్ అర్జున్, హెచ్‌యంలు, సీఆర్‌పీలు ఉన్నారు.

కుష్టు రహిత సమాజాన్ని నిర్మిద్దాం



కుష్టు నిర్ధారణ పరీక్షలు చేస్తున్న డాక్టర్ రమేష్‌రెడ్డి

పీలేరు : కుష్టు రహిత సమాజాన్ని నిర్మిద్దామని డాక్టర్ రమేష్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని తలపుల పీహెచ్‌సీ పరిధిలో బోడుమల్లువారిపల్లెలో కుష్టు నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. కుష్టు వ్యాధిపై ఎలాంటి అపోహలు లేకుండా స్పర్శలేని మచ్చలు ఉంటే నిర్ధారణ పరీక్షలు చేపించుకోవాలని కోరారు. వ్యాధి నివారణకు మందులు ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో హెచ్‌ఈ కొండయ్య, ఏఎన్‌ఎంలు రేణుక, వెంకటరత్నం, సుధ, రెడ్డెమ్మ తదితరులు పాల్గొన్నారు.

పది మంది జూదరుల అరెస్ట్

పీలేరు రూరల్ : పది మంది పేకాట రాయుళ్ల అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి రూ. 46,190 నగదు స్వాధీనం చేసుకున్నట్లు స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో సీఐ వై. గురుప్రసాద్ తెలిపారు. మంగళవారం సెబ్ అధికారులకు అందిన సమాచారం మేరకు మండలంలోని కొండ్రెడ్డిగారిపల్లె సమీపంలో పేకాట శిబిరంపై దాడి చేశారు. ఈ సందర్భంగా పదిమంది నిందితులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి నగదు స్వాధీనం చేసుకున్నట్లు సీఐ వివరించారు. ఈ దాడిలో ఎస్ఐ లక్ష్మీనరసయ్య, సిబ్బంది సుధాకర్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీకి రూ. 5.78 లక్షల ఆదాయం

పీలేరు రూరల్ : కలికిరి యల్లమ్మ తల్లి జాతకు ప్రత్యేక బస్సు సర్వీసులు నడపడం ద్వారా రూ. 5.78 లక్షలు ఆదాయం వచ్చినట్లు డీఎం కుమార్ తెలిపారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఆది, సోమవారం రెండు రోజుల పాటు కలికిరి జాతరకు 26 ప్రత్యేక సర్వీసులు 3556 కిలోమీటర్లు నడిపి రూ. 5,78,622 ఆదాయం సాధించినట్లు తెలిపారు.

విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ

పెద్దమండ్యం : మండలంలోని కలిచెర్ల తెలుగు, ఉర్దూ ఉన్నత పాఠశాలల్లోని విద్యార్థులకు మంగళవారం నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. పాఠశాలలో హెచ్‌ఎం కె. రామచంద్ర అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. విద్యార్థులకు బెల్లాల ఫౌండేషన్ వ్యవస్థాపకులు, దాతలు ముక్తాబెల్లాల, నామ్‌దేవ్ బెల్లాల వారి ఆధ్వర్యంలో ఎండిసి అధ్యక్షుడు గుర్రం రమేష్, హెచ్‌ఎం, అధికారులు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ రాము, ఎంపీడీఓ శ్రీధర్‌రావు, ఎంఈవో మనోహర, హెచ్‌ఎం రషీదాబాను, సర్పంచ్ విశ్వనాధ, జెఎస్‌పీ కన్వీనర్ రెడ్డెప్పరెడ్డి, మాజీ సర్పంచ్ విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

త్వరలో మహిళా డిగ్రీ కాలేజీకి నాక్ బృందం

మదనపల్లె సిటీ : నాక్ బృందం ప్రభుత్వ మహిళా డిగ్రీ కాలేజీని సందర్శించనున్నట్లు ఉన్నత విద్యాశాఖ ఆర్‌జేడీ డాక్టర్ బాబు తెలిపారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కాలేజీలో పేరెంట్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఆగస్టు 3న నాక్ బృందం పర్యటిస్తారన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు బృందం సభ్యులకు తమ అభిప్రాయాలను తెలియజేయాలన్నారు. కాలేజీలో అన్ని సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ క్రిష్ణవేణి, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, అధ్యాపకులు విష్ణుప్రియ, వనజ, ఖాజావల్లి, మోహన్‌వల్లి, నమ్రత, యాస్మిన్ పాల్గొన్నారు.

రేపటి నుంచి మదనపల్లెలో క్రికెట్ లీగ్ పోటీలు

మదనపల్లె : పట్టణంలోని క్రికెట్ అభిమానులకు కనువిందుచేసేందుకు తొలిసారిగా ఫ్లడ్ లైట్ల వెలుతురులో సాయంత్రం వేళల్లో ఈనెల 13, 14, 15 తేదీల్లో మూడురోజుల పాటు క్రికెట్ లీగ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు గాజులశ్రీకాంత్ తెలిపారు. మంగళవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో క్రికెట్ లీగ్‌కు సంబంధించిన వివరాలను తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పట్టణంలోని మిషన్ కాంపౌండ్‌లో 13వ తేదీ క్రికెట్ లీగ్ ప్రారంభోత్సవం, 14న పోటీలు, 15న ఫైనల్ పోటీలు జరుగుతాయన్నారు. క్రికెట్ పోటీలను పట్టణ ప్రజలందరూ వీక్షించేందుకు అనువుగా సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు నాలుగు గంటలసేపు జరుగుతాయన్నారు.

బంధాలు దూరం..వలంటీర్లే సాయం

- కష్టకాలంలో తలుపు తట్టి సేవలు
- నాలుగేళ్లుగా ప్రజలకు నిస్వార్థంగా సేవలు
- తొలి ఏడాదే రైతులకు వలంటీర్ల ద్వారా విత్తనాలు పంపిణీ
- కరోనా వేళ వలంటీర్ల సేవలు ప్రసంశనీయం



సచివాలయ వ్యవస్థ ద్వారా తొలిసారిగా రైతులకు వేరుశనగ విత్తనకాయలు పంపిణీ చేస్తున్న వలంటీర్లు (ఫైల్)



కరోనా సమయంలో పోలీసులు, ఆరోగ్యసిబ్బందితో కలసి రోగులకు సేవలు అందిస్తున్న వలంటీర్లు (ఫైల్)

గుర్రంకొండ : దేశంలోనే తొలిసారిగా ఏరాష్ట్రంలో లేని విధంగా సీఎం జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చే కొద్దినెలల్లోనే వలంటీర్ల వ్యవస్థకు శ్రీకారం చుట్టారు. అప్పటివరకు ఎలాంటి ప్రభుత్వసేవలు కావాలన్నా పంచాయతీ కార్యాలయాలు, ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిరుగుతున్న ప్రజలకు వలంటీర్ల వ్యవస్థ అండగా నిలించింది. అన్ని రకాల ప్రభుత్వసేవలు ఇంటి వద్దకే వచ్చి అందించే గొప్ప వ్యవస్థను వలంటీర్ల ద్వారా ప్రజలకు పరిచయం చేశారు. ఇప్పటికీ ప్రజల సేవలో నిస్వార్థంగా తరిస్తున్న వలంటీర్ల పనితీరు దేశంలో పలు రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకొని వారి రాష్ట్రాల్లో అమలు చేయడానికి అధ్యయనం చేసుకొని వెళ్లడం శుభపరిణామమం.

తొలిఏడాదే విత్తనకాయల పంపిణీకి శ్రీకారం : 2020లో సచివాలయాల్లో వలంటీర్ల ద్వారా రైతులకు కావాల్సిన సబ్సిడీ వేరుశనగ విత్తనకాయల్ని పంపిణీ చేయడానికి శ్రీకారం చుట్టారు. అప్పటి వరకు రైతులు వేరుశనగ విత్తనకాయల కోసం మండల కేంద్రాల్లో రోజుల తరబడి పడిగాపులు కాసే పరిస్థితి నెలకొంది. ఈనేపథ్యంలో సచివాలయల ద్వారా వలంటీర్ల సాయంతో రైతులకు తొలగిసారిగా విత్తనకాయలు అందించారు. దీంతో రైతులు హర్షతిరేకాలు ప్రకటించారు. సొంత గ్రామంలో ఎటువంటి చీకు చింతాలేకుండా వలంటర్ల ద్వారా విత్తనకాయలు తీసుకోవడంతో రైతుల ఆనందానికి అవధుల లేకుండా పోయాయి.

ప్రయోగాత్మకంగా ఇంటివద్దకే పింఛన్లు : 2019 వరకు వృద్ధులు, వికలాంగులు, వితంతవులు పంచాయతీ కార్యాలయాల వద్దకు వెళ్లి పింఛన్లు తీసుకొనే పరిస్థితి ఉండేది. సుమారు వారం రోజుల పాటు పంచాయతీ కార్యాలయల వద్ద పింఛన్ డబ్బుల కోసం పడిగాపులు కాసేవారు. నాయకులు, ప్రజాప్రతినిధులు, దళారుల దయా దాక్షిణ్యాలు, వారి సిఫార్సుల కోసం వారి ఇళ్ల వద్ద పడిగాపులు పడేవారు. ప్రతిరోజు పల్లెల నుంచి గ్రామపంచాయతీ కార్యాలయాలకు చేరుకొనేందకు ఆటోలు ఖర్చులు పింఛన్ డబ్బులు సగం ఖాళీ అయ్యేవి. పింఛన్ డబ్బులు చేతికందేసరికి వృద్ధులు, వికలాంగులకు తల ప్రాణం తోకకు వచ్చేది. ఈనేపథ్యంలో వలంటీర్ల వ్యవస్థ వచ్చిన తరువాత ప్రతి నెలా ఒకతో తేదినా అవ్వాతాతలకు ఇంటి వద్దకే వెళ్లి పింఛన్ డబ్బులు వలంటీర్లు ఇచ్చిన తొలినాళ్లలో వారి కళ్లలో ఆనంద భాష్పాలు రాలాయి. సీఎం జగన్మోహన్‌రెడ్డి తొలసారిగా అవ్వాతాతల కళ్లలోనూ, గుండెల్లో మెదిలాడు.

కరోనా సమయంలో వలంటీర్ల విస్తృత సేవలు: కరోనా ఆవహించిన సమయాల్లో వలంటీర్లు సమాజానికి చేసిన సేవలు అందరికి ఆదర్శనీయంగా నిలిచాయి. ఇళ్లలో నుంచి ఎవరూ కూడా బయటకు వచ్చే సమయంలో ధైర్యంగా బయటకు వచ్చి కరోనాలో రోగులకు, ప్రజలకు నిస్వార్థంగా సేవలు అందించారు. కరోనా సోకిన వారి ఇళ్ల వద్దకు పోలీసులు, రెవెన్యూ, ఆరోగ్యసిబ్బందితో కలిసి వలంటీర్లు వెళ్లి వారికి కావాల్సిన సహాయ సహకాలు అందించారు. వారికి బయట ప్రాంతాల్లోని ఆస్పత్రులకు తరలించడానికి తమవంతు సాయం అందించారు. వలంటర్లకు కేటాయించిన 50 కుటుంబాలపరిధిలో ఎవరైనా కరోనాబారిన పడినా అధికారులకు సమాచారం అందించి సకాలంలో వారికి వైద్యసేవలు అందించేందకు చేసిన కృషి ప్రశంసనీయం. ఇళ్లలో ఎటువంటి ఆదరణ లేని కరోనా రోగులు పలువురు వాలంటీర్లు ఇళ్లవద్దకే వెళ్లి మందులు, నిత్యావసర సరకులు, తాగునీరు అందించి తమ మానవత్వం చాటుకొన్నారు.

కరోనా రోగులకు సేవలు అందించాం



కరోనా రోగులకు అవసరమైన సేవలను ఇళ్ల వద్దకే వెళ్లి అందించాం. వారికి అవసరమైన వైద్యసాయంతో పాటు అవసరమైన వారికి మందులు ఇళ్ల వద్దకే వెళ్లి అందజేశాం. రోగులకు అవసరమైన నిత్యావసర సరకులు, తాగునీరు కుడా సకాలంలో అందించాం. కరోనా బారిన పడిన వారి వివరాలను వైద్యసిబ్బంది అందించి వారికి సకాలంలో ఆస్పత్రుల్లో సేవలు అందేలా కృషి చేశాం.

– మహేంద్ర, వలంటీర్, గుర్రంకొండ

అవ్వతాతల కళ్లలో ఆనందం చూశాం



నాలుగేళ్ల క్రితం తొలిసారి ఇంటి వద్దకే వెళ్లి పింఛన్ డబ్బులు అందించిన సమయంలో అవ్వతాతల కళ్లలో ఆనందం చూశాం. పింఛన్ డబ్బులు ఎక్కడో దూరంగా ఉన్న పంచాయతీ కార్యాలయాలకు వెళ్లి రోజంతా అక్కడే పడిగాపులు కాసినా పలువురికి పింఛన్ డబ్బులు అందేవి కావు. అలాంటి పరిస్థితి నుంచి అవ్వాతాతలు ఎక్కడ ఉంటే అక్కడికే వెళ్లి నేరుగా వారి చేతికే పింఛన్ డబ్బులు అందించే భాగ్యము కలగడం నిజంగా మా అదృష్టం.

– జానకి రామిరెడ్డి, రెడ్డివారిపల్లె, తరిగొండ గ్రామం

దర్గా భూములకు రక్షణ కల్పించాలని వినతి

గుర్రంకొండ : మండలకేంద్రమైన గుర్రంకొండ సమీపంలోని షంషేర్‌వలీ దర్గా భూములకు రక్షణ కల్పించాలని దర్గా ముతవలి కాలేషా మస్తాన్ తహసీల్దార్ ఖాజాబీని కోరారు. మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయానికి చేరుకొని లిఖితపూర్వకంగా ఆమెకు ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ దర్గా మాన్యంకు సంబంధించి సర్వే నెంబర్ 457/బిలో 6 ఎకరాలు ఉందన్నారు. సదరు భూమి వక్ఫ్‌బోర్డు స్వాధీనంలో ఉందన్నారు. ప్రస్తుతం వీటి ఫల సాయంపై వచ్చే ఆదాయంతో దర్గా నిర్వహణతో పాటు ఉరుసు ఉత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. అయితే ఇటీవల మండలంలోని సంగసముద్రం గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు దౌర్జన్యంగా కంచె వేసి ఆక్రమించుకొన్నారన్నారు. వీటి పై విచారణ జరిపి కంచెను తొలగించి, దర్గాభూములను కాపాడాలని కోరారు.

ముగిసిన ఎల్లమ్మ తిరునాల

కలికిరి : నాలుగు రోజుల పాటు వైభవంగా నిర్వహించిన కలికిరి గ్రామ దేవత ఎల్లమ్మ తిరునాల మంగళవారం పారువేట ఉత్సవంతో ముగిసింది. ఉదయం అమ్మవారికి పారువేట ఉత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాలతో పాటు ఇతర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున విచ్చేసిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. అమ్మవారి దర్శనానికి విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. జాతరలో ఆలయ నిర్వాహకులకు సహకరించిన ప్రజలు, భక్తులకు ధర్మకర్త రెడ్డివారి అశోక్‌కుమార్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. భక్తులు ఎంతో క్రమశిక్షణతో అమ్మవారిని దర్శించుకుని ఎల్లమ్మకు కృపకు పాత్రులయ్యారని అన్నారు. అలాగే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ముగ్గురు సీఐలు, ఏడుగురు ఎస్ఐలు, పోలీసు సిబ్బంది అందించిన సహకారం మరువులేనిదన్నారు.కార్యక్రమాలలో నిర్వాహకులు ఆర్.మధుసుదన్‌రెడ్డి, ఆర్.వెంకటరెడ్డి, సురేంద్రరెడ్డి, యోగేష్ రెడెడ్ తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ నియంత్రణ ప్రతి ఒక్కరి బాధ్యత

కేవీపల్లె : కుటుంబ నియంత్రణ ప్రతి ఒక్కరి బాధ్యత అని గర్నిమిట్ట, జిల్లేళ్లమంద పీహెచ్‌సీ వైద్యాధికారులు డాక్టర్ రేష్మ, డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం గర్నిమిట్ట, జిల్లేళ్లమందలో ప్రపంచ జనాభా దినోత్సవం ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న కుటుంబము చింతలేని కుటుంబమని, అధిక సంతానము వలన పలు అనర్థాలకు దారి తీస్తుందని తెలిపారు. కొత్తగా పెళ్లైన దంపతులు కొన్ని రోజులు పిల్లలు కాకుండా, తాత్కాలిక పద్ధతులు పాటించాలన్నారు. బిడ్డకు, బిడ్డకు మధ్య మూడేళ్ల విరామం తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణాధికారి భాగ్యలక్ష్మీ, పీహెచ్‌ఎన్ రమాదేవి, విస్తరణాధికారులు కృష్ణయ్య, కృష్ణమ్మ, సూపర్‌వైజర్లు పురుషోత్తం, రుక్మిణి, సిబ్బంది పాల్గొన్నారు.

మంచిచేసే ప్రభుత్వానికి మద్దతివ్వండి

పీలేరు : ప్రజల సంక్షేమం కోసం మంచిచేసే ప్రభుత్వానికి మద్దతివ్వాలని యువ పారిశ్రామిక వెత్త జి.వి. రాకేష్‌రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక నాగిరెడ్డి కాలనీలో విస్తృతంగా పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం విశేష కృషి చేస్తోందని తెలిపారు. ప్రతి కుటుంబం ఆర్థికంగా బలోపేతం కావడమే లక్ష్యంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజల నుంచి వచ్చే సమస్యలు తక్షణ పరిష్కారానికి తమవంతు కృషి చేస్తామని తెలిపారు. నిరంతరం ప్రజా సంక్షేమానికి పాటుపడుతున్న ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డిని నిండు మనస్సుతో ఆశీర్వదించాలని పిలుపునిచ్చారు. వైఎస్సార్‌సీపీ జిల్లా మహిళా అధ్యక్షురాలు మహితాఆనంద్, రాష్ట్ర కార్యదర్శి హుమయూన్, ఉదయ్‌కుమార్, సాంబశివారెడ్డి, కృష్ణారెడ్డి, బాలం నరేంద్రరెడ్డి, భాస్కర్‌రెడ్డి, ఉదయ్‌కుమార్ పాల్గొన్నారు.

పవన్ కల్యాణ్ వ్యాఖ్యలపై నిరసనల వెల్లువ



పెద్దతిప్పసముద్రంలో పవన్ దిష్టి బొమ్మ దహనం



కలకిరి : ఇందిరమ్మకాలని వద్ద ..



వాల్మీకిపురం: గాంధీబస్టాండ్ వద్ద నిరసన



కేవీపల్లె : పవన్‌కల్యాణ్ దిష్టిబొమ్మ దహనం

వలంటీరు వ్యవస్థ ఉగ్రరూపం దాల్చింది. పిచ్చి కూతలు కూస్తే ఉపేక్షించబోమని వలంటీర్లు హెచ్చరించారు. నిస్వార్థంగా సేవలు చేస్తుంటే పవన్ కళ్యాణ్ నీచ వ్యాఖ్యలు చేయడంపై మండి పడ్డారు. అనంతరం పవన్ దిష్టిబొమ్మలను దహనం చేశారు. పెద్దతిప్పసముద్రం, కలికిరి, వాల్మీకిపురం, పీలేరు, కేవీపల్లె, పెద్దమండ్యం, తంబళ్లపల్లెలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. - సాక్షి నెట్‌వర్క్

అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

నిమ్మనపల్లె : రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమమే వైఎస్సార్ సీపీ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే నవాజ్‌బాషా అన్నారు. మంగళవారం మండలంలోని కొండయ్యగారిపల్లె పంచాయతీలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు సర్పంచ్ వరలక్ష్మి, వైఎస్సార్ సీపీ నాయకులు శశిధరరెడ్డి, ఎంపీపీ నరసింహులు, సింగిల్‌విండో అధ్యక్షుడు రెడ్డిశేఖర్‌రెడ్డి, ఆర్‌బీకే చైర్మన్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, మండల ఇన్‌చార్జ్ రమణారెడ్డి, సచివాలయ కన్వీనర్ రామ్మోహన్‌రెడ్డి ఘనస్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికీ వెళ్లిన ఎమ్మెల్యే నాలుగేళ్లుగా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాన్ని వివరించారు. ఈ క్రమంలో పలువురు ఆయన దృష్టికి తీసుకువచ్చిన చిన్నచిన్న సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వైస్ ఎంపీపీ జయప్రకాష్‌రెడ్డి, సర్పంచులు సుబ్రహ్మణ్యం, చంద్రాయుడు, నాయకులు యుగంధర్‌రెడ్డి, నరేంద్రరెడ్డి, నవీన్‌కుమార్‌రెడ్డి, బ్యాంకుమనోహర, హేమంత్, తహసీల్దార్ సీ.ఆర్.మంజుల, ఎంపీడీఓ శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి

ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి



గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి

కురబలకోట : పేదల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి అన్నారు. మంగళవారం ఆయన కురబలకోట మండలంలోని అంగళ్లు కస్పాలో ఆగ్రామ ఉత్తమ సర్పంచ్ పోరెడ్డి విశ్వారెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రతి గడపకు వెళ్లి సంక్షేమ పథకాలు అందుతున్నాయా..లేదా అని విచారించారు. 99 శాతం మంది పథకాలు అందుతున్నాయని సంతోషంగా ఉన్నామని ప్రజలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసమే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. జగన్ పథకాలు జనాదరణ పొందాయన్నారు. గత టీడీపీ ప్రభుత్వం అర్హులకు పథకాలు అందకుండా ఎలా కత్తిరించాలా అనే ఆలోచనతో చంద్రబాబు పాలన సాగించారన్నారు. అదే సీఎం జగన్ ప్రభుత్వం అర్హుల కోసం వెతికి మరీ లబ్ధి చేకూరుస్తోందన్నారు. పాదయాత్రలో ఇచ్చిన హామీలను 99 శాతం నెరవేర్చారన్నారు. జెడ్పీటీసీ బైసాని జ్యోతి, బైసాని చంద్రశేఖర్ రెడ్డి, బి. దస్తగిరి, పోరెడ్డి విశ్వనాధరెడ్డి, డీఆర్. ఉమాపతిరెడ్డి, తహసీల్దారు ఎం. భీమేశ్వరరావు, ఎంపీడీఓ దిలీప్‌కుమార్, భూదేవి, ఎన్వీఆర్ ఫిరోజ్‌ఖాన్, రెడ్డికుమారి తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు లబ్ధి చేకూర్చడానికే పథకాలు

పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి



మండెంవారిపల్లెలో సంక్షేమ లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

కలకడ : పేదలకు లబ్ధి చేకూర్చడానికే సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని ముడియంవారిపల్లె పంచాయతీ లోని ఎస్సీకాలనీ, ఎస్టీ కాలనీ, నవాబుపేట పంచాయతీ గొళ్ళపల్లె, చావిడికాడపల్లె, మాదిగపల్లె, నవాబుపేటమాలపల్లె, మండెంవారిపల్లె, మాలపల్లె గ్రామాలలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం మంజూరు చేసిన సంక్షేమ పథకాలను వివరించి, చేకూరిన లబ్ధిని తెలియజేశారు. ఆరు గ్రామాలలో 22 దరఖాస్తులు అందగా 14 సమస్యలను అక్కడికి అక్కడే పరిష్కరించారు. ఎంపీపీ శ్రీదేవి, జెడ్పీటీసీ సభ్యురాలు హారిక, కమలాకర్‌రెడ్డి, సర్పంచ్ శాంతమ్మ, మోహన్‌రాజ, బాబురెడ్డి, రెడ్డెప్పరెడ్డి, మస్తాన్‌రెడ్డి, శ్రీదేవి చెన్నారెడ్డి, మండల ప్రత్యేక ఆహ్వానితులు జివి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో ప్రజల వద్దకే ప్రభుత్వ సేవలు



కోళ్లబైలు-2 గ్రామసచివాలయ పరిధిలో సర్టిఫికెట్లు అందిస్తున్న ఎమ్మెల్యే నవాజ్‌బాషా, డీపీఓ ధనలక్ష్మి తదితరులు



పీలేరు : ధ్రువపత్రాలు పంపిణీ చేస్తున్న తహసీల్దార్ ధనుంజయలు



గుర్రంకొండ : ఉచితంగా సర్టిఫికెట్లు అందజేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



మాట్లాడుతున్న రాష్ట్రపద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ సురేంద్రనాథ్

ఎమ్మెల్యే నవాజ్‌బాషా

మదనపల్లె : రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజల వద్దకే ప్రభుత్వ సేవలు అందుతున్నాయని ఎమ్మెల్యే నవాజ్‌బాషా అన్నారు. ఎంపీడీఓ భానుప్రసాద్ అధ్యక్షతన మంగళవారం మండలంలోని కోళ్లబైలు-2, పోతబోలు గ్రామసచివాలయాల పరిధిలో జగనన్న సురక్ష క్యాంపులు నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే నవాజ్‌బాషా, ఎంపీపీ రెడ్డెమ్మ, డీపీఓ ధనలక్ష్మి, తహసీల్దార్ మహబూబ్‌చాంద్, వైస్ ఎంపీపీ నందినితాజ్, పసుపులేటి రమణ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అర్హులందరికీ మేలు జరగాలన్న ఏకైక లక్ష్యంతో సీఎం వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి జగనన్న సురక్షను ప్రవేశపెట్టారన్నారు. గ్రామాల్లో క్షేత్రస్థాయిలో ప్రభుత్వం అందిస్తున్న సేవలు సంతృప్తికరంగా ఉన్నాయని, సాంకేతిక కారణాల వల్ల ఇంకా ఏ విధమైన పథకాలు అందకపోయినా, సర్టిఫికేట్లు మంజూరు కాకపోయినా జగనన్న సురక్ష కార్యక్రమంలో అందజేయడం జరుగుతోందన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు బండిశశికళ, ఈశ్వరయ్య, మండల జేసీకే ఇన్‌చార్జ్ పోతబోలునాగరాజ, వైఎస్సార్ సీపీ నాయకులు వెలుగుచంద్ర, బండిమనోహర్, శీలంరమేష్, ఎస్.ఇర్ఫాన్‌ఖాన్ పాల్గొన్నారు.

జగనన్న సురక్ష పేదలకు వరం

పీలేరు రూరల్ : జగనన్న సురక్ష పేదలకు వరమని తహసీల్దార్ ధనుంజయలు అన్నారు. మంగళవారం మండలంలోని బాలంవారిపల్లె, పట్టణంలోని నాలుగో గ్రామ సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఎలాంటి రుసుము లేకుండా 11 రకాల సేవలు ఉచితంగా అందించడం హర్షణీయమన్నారు. బాలంవారిపల్లెలో 808, నాలుగో సచివాలయంలో 415 ధ్రువపత్రాలు పంపిణీ చేశారు. ఎంపీడీవో మురళీమోహన్‌రెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు బి.డి. నారాయణరెడ్డి, ఏఎంసీ చైర్మన్ యల్లయ్య, సర్పంచ్ నాగమ్మ, ఎంపీటీసీ దామోదర్, ఏఎస్‌వో రామ్మోహన్, ఏపీఎం లక్ష్మణరెడ్డి పాల్గొన్నారు.

ఉచితంగా సేవలు

కేవీపల్లె : జగనన్న సురక్ష కార్యక్రమం సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ నరసింహులు అన్నారు. మంగళవారం మండలంలోని నూతనకాల్వ గ్రామ సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి రుసుము లేకుండా 11 రకాల సేవలు ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఉపేంద్రరెడ్డి, వైస్ ఎంపీపీ వెంకటరమణారెడ్డి, మండల ప్రత్యేక ఆహ్వానితులు ఆంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమానికి సు‘రక్ష’

పెద్దతిప్పసముద్రం : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం పేదలకు వరంలాంటిదని ఎంపీపీ మహమూద్, జేసీఎస్ కన్వీనర్ డ్రిప్ రమణ, సర్పంచ్ సుబ్బిరెడ్డి, ఎంపీటీసీ నాగార్జునరెడ్డిలు అన్నారు. మంగళవారం మండలంలోని బూర్లపల్లి సచివాలయంలో కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీవో గిరిధర్‌రెడ్డి, తహశీల్దార్ విద్యాసాగర్‌లు మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అందని అర్హులైన పేదలను గుర్తించి వారికి తక్షణమే పథకాలు అందేలా చూడటమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని ప్రజలకు సూచించారు.

జగనన్న సురక్షపై అవగాహన

గుర్రంకొండ : జగనన్న సురక్ష పథకంపై ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాల్సిన భాధ్యత వలంటీర్లపై ఉందని తహసీల్దార్ ఖాజాబీ, ఎంపీడీవో వెంకటేశులు అన్నారు. మంగళవారం మండలంలోని గుర్రంకొండ-1, శెట్టివారిపల్లె సచివాలయాల్లో జగనన్న సురక్ష పథకం గ్రామసభ నిర్వహించారు. ఈసందర్భంగా రెండు సచివాలయల పరిధిలో సురక్ష పథకానికి దరఖాస్తు చేసుకొన్న 354 మందికి ఉచితంగా సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు ముక్తియార్, మండల స్పెషలాఫీసర్ లాల్‌స్వామి, మండలప్రత్యేక ఆహ్వానితులు అప్పల్ల, ఉపసర్పంచ్ కొండేటి సుమలత, ఎంపీటీసీ ఖాదిర్, హౌస్‌ఫెడ్ కార్యదర్శి గయాజ్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

సేవలు సద్వినియోగం చేసుకొండి

బి.కొత్తకోట : ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న 11 రకాల ఉచిత సేవలను సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ రఫీక్‌అహ్మద్ కోరారు. మంగళవారం మండలంలోని తుమ్మనంగుట్టలో జగనన్న సురక్ష సభను నిర్వహించారు. దరఖాస్తు చేసుకున్న వారికి ధృవీకరణ పత్రాలను పంపిణీ చేశారు. ఎంపీడీఓ శంకరయ్య, ఎంపీపీ లక్ష్మినరసమ్మ, వైస్‌ఎంపీపీ ఖాదర్‌వలీ, ఎంఈవో రెడ్డిశేఖర్, సర్పంచ్ రుక్మిణీ, ఏపీఎం మురళీ, కోఆప్షన్ నాసిర్‌వలీ, రెడ్డిహరి పాల్గొన్నారు.

కన్నెమడుగులో జగనన్న సురక్ష

తంబళ్లపల్లె : జగన్న సురక్ష ద్వారా ప్రజలకు ఉచితంగా సేవలు అందిస్తున్నట్లు రాష్ట్రపద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ సురేంద్రనాథ్ అన్నారు. మంగళవారం కన్నెమడుగులో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో సంక్షేమ పాలన సాగిస్తూ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. ప్రతి పథకం గురించి ప్రజలకు అవగాహన కల్పించినప్పుడే తగిన ఫలితాలు సాధ్యమన్నారు. కార్యక్రమంలో సర్పంచులు శ్యామలమ్మ, జ్యోతి, ఎంపీటీసీ సభ్యులు మహేష్, స్పెషలాఫీసర్ సందప్ప, తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీవో సురేంద్రనాథ్, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ నారాయణరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చౌడేశ్వర్, మల్లయ్యకొండ చైర్మన్ మల్‌రెడ్డి, లక్ష్మీరెడ్డి, రామశంఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

పేదల సమగ్రాభివృద్ధికి కృషి

కలికిరి : పేదల సమగ్రాభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని మార్క్‌ఫెడ్ మాజీ చైర్మెన్ నల్లారి తిమారెడ్డి అన్నారు. మండలంలోని మర్రికుంటపల్లి, గుండ్లూరు గ్రామాలలో మంగళవారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమాలలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకప్పుడు కుల, ఆదాయ ధృవీకరణాలకే రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వచ్చేదని, అటువంటివి నేడు ఉచితంగా ఇంటి వద్దనే అందిస్తుండటం ప్రభుత్వానికి పేదల పట్ల ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. కార్యక్రమాలలో ఎంపీపీ నూర్జహాన్, జెడ్పీటీసీ సభ్యురాలు పద్మజ, తహశీల్దారు భాగ్యలత, ఎంపీడీఓ గంగయ్య, గ్రామ సచివాలయాల కన్వీనర్ రెడ్డెప్ప, ఎంపీటీసీ సభ్యుడు రవీంద్రనాధరెడ్డి పాల్గొన్నారు.

కలకడలో..

కలకడ : అర్హులకు మంచి అవకాశం జగనన్న సురక్ష కార్యక్రమం అని కోన, కలకడ సర్పంచ్‌లు జల్లా రాజగోపాల్‌రెడ్డి, ప్యారీజాన్‌లు అన్నారు. మంగళవారం కోన, కలకడ సచావాలయం పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. లబ్ధిదారులకు వివిధ ధ్రువపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ ప్రదీప్, ఎంపీడీఓ పరమేశ్వర్‌రెడ్డి, జెడ్పీటీసీ హారిక, కమలాకర్‌రెడ్డి, షావత్ అలీఖాన్ పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో ఉచిత సేవలు

వాల్మీకిపురం : నిత్యం ప్రజలతో మమేకమై ఉండే నాయకులను ఆదరించాలని, అలాంటి వారినే ఎమ్మెల్యేలు, ఎంపీలుగా ఎన్నుకోవాలని రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ అబ్దుల్ కలీమ్, సర్పంచ్ గంగులమ్మ అన్నారు. మంగళవారం వాల్మీకిపురం సచివాలయం 1లో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో లబ్ధిదారులకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, ఎంపి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి ఎళ్లవేళలా నియోజకవర్గంలో పర్యటిస్తూ ప్రజలతో మమేకమై సేవలందిస్తున్నారన్నారు. ఎంపీడీఓ షబ్బీర్ అహ్మద్, ఈవో ఉదయ్ కుమార్, ఉపసర్పంచ్ కేశవ రెడ్డి, వైస్ ఎంపిపిలు వెంకట్రమణ, కిరణ్ కుమార్, నాయకులు మహబూబ్‌బాషా, శ్రీనివాసులు, రాయుడు, రఘు, ఇర్ఫాన్, గణేష్ పాల్గొన్నారు.